మానవ అక్రమ రవాణా ప్రమాదకర సమస్య

హనుమకొండ చౌరస్తా, జనవరి 11 : మానవ అక్రమ రవాణా సమాజానికి అత్యంత ప్రమాదకర సమస్యగా పరిణమిస్తున్నదని కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా వరంగల్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. బాలికలు, మహిళలే అక్రమ రవాణా ముఠాలకు ప్రధాన టార్గెట్లని, పట్టణాల్లో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వర్గాలను లక్ష్యంగా చేసుకుంటాయని, అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేసిరెడ్డి మాధవి, ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్, నటరాజ శేఖర్, ప్రియాంక, కల్యాణ్ పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న కడియం కావ్య

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ఆత్మకూరు, జనవరి 11 : పెంచికలపేటకు చెందిన గోవింద్ కుమారస్వామి(50) గురువారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఏఎస్సై గోవర్ధన్ కథనం ప్రకారం.. ఆరేళ్ల క్రితం కుమారస్వామి కూతురు రచన ఆత్మహత్య చేసుకుంది. అప్పటి నుంచి అతడు తాగుడుకు బానిసయ్యాడు. దానికి తోడు కడుపునొప్పితో బాధపడుతున్నాడు. వైద్యం చేయించినా నయం కాకపోవడంతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

పురుగుల మందు తాగి మరో వ్యక్తి..

నెక్కొండ, జనవరి 11 : క్యాన్సర్‌తో బాధపడుతున్న వ్యక్తి ఆ వ్యాధి నయం కాకపోవడంతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై జానీబాషా కథనం ప్రకారం.. పిట్టకాయలబోడుతండాకు చెందిన ధరావత్ రమేశ్(45) బుధవారం తన వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగాడు. ఎంజీఎం దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. భార్య మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

కమలాపూర్, జనవరి 11 : మండలంలోని మర్రిపెల్లిగూడెం గ్రామానికి చెందిన సదువాల రమ(45) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు సీఐ సంజీవ్ గురువారం తెలిపారు. భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం బాగిర్థిపేటకు చెందిన రమకు 25ఏళ్ల క్రితం మర్రిపెల్లిగూడేనికి చెందిన సదువాల స్వామితో వివాహం జరిగింది. వీరు కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం రమ గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో పడి మృతి చెందినట్లు గుర్తించారు. కాగా, రమ మృతిపై ఆమె అన్న అనుమానం వ్యక్తం చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నల్లబెల్లి, జనవరి 11: రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. దస్తగిరిపల్లికి చెందిన ఎలబోయిన కొమురయ్య(60) మండలకేంద్రంలోని వైన్ షాపులో పని చేస్తున్నాడు. ఈ నెల 7న సైకిల్‌పై ఇంటికి వస్తుండగా శనిగరం సమీపంలో బైక్ ఢీకొట్టింది. దీంతో కొమురయ్యకు తీవ్రగాయాలయ్యాయి. అతడిని సికింద్రాబాద్ గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కుమార్తె మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నగేశ్ చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, SALLURI MANJULA RANI (New Name), previously called KARUPOJU MANJULA RANI (Old Name), and R/o. H.No. 40-1-74, Mamnoor, Near: IOB Bank, Khila Warangal Mandal, Warangal Dist.- 506166, T.S., India. and solemnly declare.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

బీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి

- జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్
- సాదాసీదాగా జడ్పీస్థాయీ సంఘ సమావేశం
- శాఖల వారీగా అధికారులతో సమీక్ష

హనుమకొండ, జనవరి 11 : బీఆర్ఎస్ పాలనలో అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందిందని జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్ అన్నారు. గురువారం హనుమకొండలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో వరంగల్ అర్బన్ జడ్పీ స్థాయీ సంఘాల సమావేశాలు జరిగాయి. జడ్పీ చైర్మన్ అధ్యక్షతన 1, 2, 4, 7వ, వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు అధ్యక్షతన 3వ, ధర్మసాగర్ జడ్పీటీసీ పిట్టల శ్రీలత అధ్యక్షతన 5వ, హసన్‌పర్తి జడ్పీటీసీ సునీత అధ్యక్షతన జరిగిన 6వ స్థాయీ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు నడిచిందన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో వెంకటేశ్వర్ రావు, జడ్పీటీసీలు వంగ రవి, లాండిగ కల్యాణి పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్

ట్రాఫిక్ చలాన్ల వసూళ్లు రూ.20.31కోట్లు

సుబేదారి, జనవరి 11 : వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈ నెల 26 నుంచి గురువారం వరకు పెండింగ్ చలాన్ల ద్వారా రూ. 20,31,92,132 వసూలైనట్లు ట్రాఫిక్ పోలీసు అధికారులు తెలిపారు. హనుమకొండ, వరంగల్, కాజీపేట ట్రాఫిక్ పోలీసు స్టేషన్ల పరిధిలో 7.19లక్షల పెండింగ్ చలాన్లు క్లియర్ అయినట్లు వారు చెప్పారు.

వాహనాల వేలం ద్వారా రూ.1.75లక్షల ఆదాయం

పరకాల, జనవరి 11 : పరకాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో సీజ్ చేసిన వాహనాల వేలం ద్వారా రూ.1.75లక్షల ఆదాయం సమకూరినట్లు ఎక్సైజ్ సీఐ జగన్నాథరావు పేర్కొన్నారు. పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో గురువారం డీపీఈవో లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో వాహనాలను వేలం వేయగా, బిడ్‌ల రూపంలో రూ.1.50 లక్షలు, జీఎస్టీ రూపంలో రూ.24,930 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై పద్మ, సిబ్బంది లక్ష్మణ్‌చారి, సమ్మయ్య, సత్తయ్య, రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంపీగా పోటీచేసే అవకాశం కల్పించండి : బీఆర్ లెనిన్

హనుమకొండ చౌరస్తా, జనవరి 11 : సీనియర్ జర్నలిస్టు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్ సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇండియా కూటమి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా తన పేరు పరిశీలించి అవకాశం కల్పించాలని ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.

గుడిసెలు కూల్చివేత

హనుమకొండ, జనవరి 11 : గోపాలపురం చెరువు శిఖంలో సీపీఎం ఆధ్వర్యంలో అక్రమంగా వేసిన గుడిసెలను బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పోలీసులు, రెవెన్యూ, బల్దియా అధికారులు కూల్చివేశారు. ఈ క్రమంలో సీపీఎం నాయకులు, గుడిసె వాసులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. కాగా, గురువారం సీపీఎం నాయకులు ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు సిక్తా పట్నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ రావు, సారంపెల్లి వాసుదేవరెడ్డి, చుక్కయ్య పాల్గొన్నారు.

బైక్‌లు ఢీకొని ఇద్దరికి గాయాలు

దామెర, జనవరి 11 : ఊరుగొండ పెట్రోల్‌బంక్ సమీపంలో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ములుగు బుద్దారం గ్రామానికి చెందిన వేణు (35) కూతురుతో బైక్‌పై గుడెప్పాడ్ వెళ్తుండగా ఎదురుగా బైక్‌పై వరంగల్ వైపు వస్తున్న పత్తిపాకకు చెందిన వెంకటేశ్ అతి వేగంతో ఢీకొట్టాడు. ఈ ఘటనలో వేణు, వెంకటేశ్‌కు గాయాలయ్యాయి.

నియామక పత్రం అందుకుంటున్న రాజు

టీఎస్ బీసీ సంక్షేమ సంఘం అర్బన్ అధ్యక్షుడిగా రాజు

గిర్మాజీపేట, జనవరి 11: తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వరంగల్ అర్బన్ అధ్యక్షుడిగా అప్పరాజు రాజు ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం ఆయన హైదరాబాద్‌లో సంఘం అధ్యక్షుడు బైరి రవి కృష్ణ చేతులమీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షుడు జూజుల శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు రవికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ తాళ్ల రవి, వడ్లకొండ వేణుగోపాల్, దాడి మల్లయ్య పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

ఆత్మకూరు, జనవరి 11 : అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్ గురువారం పరిశీలించారు. బారికేడ్లు, భక్తుల కోసం పార్కింగ్ స్థలాల ఏర్పాటు, రోడ్ మ్యాప్‌పై అధికారులతో సమీక్ష చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జగన్‌మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, సీఐ రవిరాజ్, జాతర కమిటీ మాజీ చైర్మన్ బోరిగం స్వామి పాల్గొన్నారు.

వార్డెన్‌పై చర్యలకు సిఫారసు

నల్లబెల్లి, జనవరి 11: గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల వార్డెన్ పద్మావతిపై చర్యలకు ఉన్నతాధికారులకు సిఫారసు చేయనున్నట్లు డీటీడీవో సౌజన్య తెలిపారు. మూడుచెక్కలపల్లిలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో డీటీడీవో గురువారం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజన వసతితో పాటు స్టోర్ రూమ్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. వార్డెన్‌పై అసహనం వ్యక్తం చేశారు. మెనూ పాటించేలా చూడాలని హెచ్ఎం సాంబయ్యను ఆదేశించారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషిచేయాలి

హనుమకొండ, జనవరి 11 : బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ పిలుపునిచ్చారు. ఈ నెల 31 వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్ స్పెషల్ డ్రైవ్ సమన్వయ సమావేశం జిల్లా సంక్షేమాధికారి మధురిమ అధ్యక్షతన కలెక్టరేట్‌లో జరిగింది. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదకరమైన ప్రదేశాల్లో బాలలతో పనిచేయిస్తే యజమానులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఆ పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించే వరకు బాలల సంరక్షణ కేంద్రాల్లో పునరావాసం కల్పించాలన్నారు. ఎక్కడైనా బాల కార్మికులను గుర్తిస్తే డయల్ 100కు సమాచారం అందించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. డీడబ్ల్యూవో మాట్లాడుతూ.. ఇప్పటివరకు 2265 మంది చిన్నారులను వారి తల్లిదండ్రులకు అప్పగించామని తెలిపారు. 58 కేసులు నమోదు చేశామన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు రాజేంద్ర ప్రసాద్, హైమావతి, డీసీఎల్ రమేశ్, ఎన్సీఎల్పీ పీడీ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలి

ఖిలావరంగల్, జనవరి 11: వానకాలం, యాసంగి 2022-23 సీఎంఆర్ డెలివరీ వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం మిల్లర్లతో సమీక్షించారు. జిల్లాలో 2022-23 సంవత్సరానికి సంబంధించిన సీఎంఆర్‌ను త్వరగా పూర్తి చేయాలని సీఎస్‌సీ, ఎఫ్‌సీఐ అధికారులను ఆదేశించారు. అలాగే, కలెక్టరేట్‌లో లింగ నిర్ధారణ పరీక్షల చట్టంపై జిల్లా స్థాయి సమావేశం జరగా కలెక్టర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేసే దవాఖానలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, కలెక్టరేట్‌లో ఈఆర్వీలు, ఏఈఆరోలకు పట్టభద్రుల ఎన్నికల జాబితాపై శిక్షణ ఇచ్చారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

మామునూరు ఎయిర్‌పోర్టు పరిశీలన

కరీమాబాద్ : మామునూరు ఎయిర్‌పోర్టును కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించారు. ఎన్సీసీ ఆధ్వర్యంలో ఎయిర్‌పోర్టులో నిర్వహిస్తున్న పైలట్ శిక్షణకు సంబంధించిన వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. మామునూరు ఎయిర్‌పోర్టు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.

ప్రాణం తీసిన అతివేగం

- బైక్‌ను ఢీకొట్టిన కారు
- బాలుడి మృతి.. తండ్రికి తీవ్రగాయాలు

రాయపర్తి, జనవరి 11 : మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో కుమారుడు మృతి చెందగా తండ్రి తీవ్రంగా గాయపడ్డాడు. మండలకేంద్రం శివారులోని వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై గురువారం జరిగిన ఈ ఘటన వివరాలను ఎస్సై దేశిని విజయ్‌కుమార్ వెల్లడించారు. పన్యానాయక్‌తండాకు చెందిన జాటోత్ రమేశ్ తన కుమారుడు యాకేశ్‌కుమార్(5)తో కలిసి బైక్‌పై రాయపర్తి నుంచి స్వగ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో తొర్రూరు వైపు నుంచి వరంగల్ వైపు వేగంగా వస్తున్న కారు అదుపు తప్పి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్ పూర్తిగా ధ్వంసం కాగా, రమేశ్, యాకేశ్‌కుమార్ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

యాకేశ్(ఫైల్)

కేఎంసీలో టెండర్ నోటిఫికేషన్ విడుదల

వరంగల్‌చౌరస్తా, జనవరి 11: కాకతీయ మెడికల్ కళాశాలలో 2023-24 సంవత్సరానికి రసాయనాలు, రియేజంట్స్, కిట్లు తదితర వస్తు కొనుగోలు టెండర్‌కు గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 16 నుంచి 23 సాయంత్రం 4 గంటల వరకు టెండర్ దరఖాస్తులు కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని అధికారులు సూచించారు. 27లోగా దరఖాస్తు చేసుకోవాలని, 29న ఉదయం 11 గంటలకు కేఎంసీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో టెండర్ ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు.

కోతుల దాడిలో మహిళకు గాయాలు

నర్సంపేటరూరల్, జనవరి 11: కోతుల దాడిలో మహిళకు తీవ్ర గాయాలైన ఘటన గురిజాలలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన కొక్కు లక్ష్మి ఇంటి వద్ద పని చేస్తుండగా కోతులు ఒక్కసారిగా ఇంటిపైకి వచ్చాయి. వాటిలో కొన్ని ఆమెపై దాడి చేశాయి. తీవ్రంగా గాయపడిన లక్ష్మిని స్థానికులు నర్సంపేట దవాఖానకు తరలించారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

పరకాల, జనవరి 11 : న్యాక్ కేంద్రంలో ఈ నెల 22 నుంచి జరుగనున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కేంద్రం ఇన్‌చార్జ్ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెయింటింగ్, ఎలక్ట్రికల్, మెషినరీ విభాగాల్లో 15 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఉంటుందని, రూ.300, మధ్యాహ్న భోజనం, యూనిఫాం, స్టేషనరీ అందిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు సంప్రదించాలని సూచించారు.

శిశు మరణాలు తగ్గాయి : డీఎంహెచ్‌వో

వరంగల్, జనవరి 11 : ప్రభుత్వం చేపడుతున్న మాతా శిశు సంరక్షణ చర్యలతో జిల్లా వ్యాప్తంగా శిశు మరణాలు తగ్గాయని డీఎంహెచ్‌వో సాంబశివరావు అన్నారు. గురువారం కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 ఏళ్లలోపు చిన్నారుల ఆరోగ్యంపై పీహెచ్‌సీ సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో అదనపు డీఎంహెచ్‌వో మదన్‌మోహన్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో యాకూబ్ పాషా, గైనకాలజిస్ట్ ప్రసన్నలక్ష్మి, ఎస్ఎన్‌సీయూ డాక్టర్ భార్గవ్, డీఐవో వాణిశ్రీ, డాక్టర్లు పాల్గొన్నారు.

సంక్రాంతి వేడుకలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

'ఏకశిల'లో సంక్రాంతి సంబురాలు

హనుమకొండ చౌరస్తా, జనవరి 11 : రెడ్డికాలనీలోని ఏకశిలా కాన్సెప్ట్ స్కూల్‌లో గురువారం సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. హరిదాసు వేషధారణలు ఆకట్టుకున్నాయి. విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు సంస్కృతీసంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వప్నారెడ్డి, ఉపాధ్యాయులు శోభ, పావని, సుమాంజలి, చైతన్య, హరినాథ్ పాల్గొన్నారు.

ఈఎంఐల చెల్లింపులపై ఆందోళన వద్దు

గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

వరంగల్, జనవరి 11 : స్వచ్ఛ ఆటో ఓనర్ కం డ్రైవర్ల సమస్యలపై ప్రభుత్వానికి లేఖ రాశామని, బల్దియా చెల్లించాల్సిన ఈఎంఐలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం కార్మిక సంఘాల నాయకులతో నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయంలో చర్చించారు. క్రమబద్ధీకరణ అంశం బల్దియా చేతుల్లో లేదని, డ్రైవర్ల ఉద్యోగ భద్రత అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయామన్నారు. కొంతమంది పథకం ప్రకారం సమస్యను జఠిలం చేసే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్, సీఎంహెచ్‌వో రాజేశ్ పాల్గొన్నారు. కాగా, మడికొండ, నంది హిల్స్, రాంకీ, జక్కలొద్ది ప్రాంతాల్లో బహుళ అంతస్తుల నిర్మాణాలను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఎంజీఎంలో నర్సుల ఆందోళన

వరంగల్ చౌరస్తా, జనవరి 11 : నర్సులను దూషించిన స్వీపర్ రాజమ్మపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎంజీఎం దవాఖానలో గురువారం మధ్యాహ్నం నర్సులు విధులు బహిష్కరించి ఆందోళన చేశారు. పారిశుధ్య పనులు చేయకపోవడంతో రాజమ్మపై వార్డు హెడ్‌నర్సు పద్మలత మంగళవారం అధికారులకు ఫిర్యాదు చేసిందని, దీంతో రాజమ్మ దురుసుగా ప్రవర్తించిందని ఆరోపించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ చంద్రశేఖర్ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) (HO: బెంగళూరు-560002)
హనుమకొండ-I (2450), తెలంగాణ-506001
ఇ-మెయిల్: cb2450@canarabank.com

స్వాధీనతా ప్రకటన [సెక్షన్ 13(4)] (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) (ఇకమీదట ''చట్టం''గా రిఫర్ చేయబడుతుంది) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 1,34,93,884.16/- (ఒక కోటి ముప్పైనాలుగు లక్షల తొంభైమూడు వేల ఎనిమిది వందల ఎనభై నాలుగు రూపాయల పదహారు పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీత **M/s అది వరాహ టెక్స్‌టైల్స్, ప్రాతినిధ్యం వహించు దాని యజమాని: శ్రీమతి సామంతుల పద్మ**, ప్లాట్ నం. 31, సర్వే నం. 1791/1, మడికొండ టెక్స్‌టైల్ పార్క్, మడికొండ (గ్రా), కాజీపేట (మం), వరంగల్, తెలంగాణ-506142 వారిని కోరుతూ **06-11-2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు.
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 & 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **06 జనవరి, 2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏదేని లావాదేవీలు **06-11-2023 తేదీ డిమాండ్ నోటీసు**లో తెలిపిన ప్రకారం **రూ. 1,34,93,884.16/- (ఒక కోటి ముప్పైనాలుగు లక్షల తొంభైమూడు వేల ఎనిమిది వందల ఎనభై నాలుగు రూపాయల పదహారు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం కొరకు **కెనరా బ్యాంక్, హనుమకొండ-I శాఖ**, గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నం. a2/1, బాలసముద్రం మెయిన్ రోడ్, హనుమకొండ, వరంగల్, తెలంగాణ-506001 చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ ఆఫీస్ వరంగల్, హనుమకొండ జిల్లా-506142, కాజీపేట మండలం, మడికొండ, టెక్స్‌టైల్ పార్క్ వద్దగల దానిలో ప్లాంట్ మరియు మెషినరీ మరియు 538.20 చ.గజాలు లేదా 450.00 చ.మీటర్ల విస్తీర్ణం, సర్వే నం. 1791/1, ప్లాట్ నం. 31పై ఇండస్ట్రియల్ యూనిట్ గల భూమి మరియు భవనం కలిగిన ఆస్తి యావత్తు మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నం. 30, దక్షిణం: ప్లాట్ నం. 32, తూర్పు: 12.20 మీటర్ల వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నం.18.
తేది: 06-01-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హనుమకొండ

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) (HO: బెంగళూరు-560002)
హనుమకొండ-I శాఖ (2450), తెలంగాణ-506001
ఇ-మెయిల్: cb2450@canarabank.com

స్వాధీనతా ప్రకటన [సెక్షన్ 13(4)] (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) (ఇకమీదట ''చట్టం''గా రిఫర్ చేయబడుతుంది) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 1,35,36,890.62 (ఒక కోటి ముప్పై ఐదు లక్షల ముప్పై ఆరు వేల ఎనిమిది వందల తొంభై రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీత **మెస్సర్స్ వినాయక టెక్స్ టైల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమాని శ్రీమతి పురుగొండ శాంత**, ప్లాట్ నం.18, సర్వే నం.1791/1, మడికొండ టెక్స్ టైల్ పార్క్, మడికొండ (గ్రా), కాజీపేట (మం), వరంగల్, తెలంగాణ-506142 వారిని కోరుతూ **01-11-2023 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేశారు.
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 & 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగ